**పత్రికాప్రకటన** **కాకినాడ, ఏప్రిల్ 4, 2020.**

జిల్లాలో ప్రారంభం కానున్న రబీ సీజన్ గాను రైస్ మిల్ ప్రతినిధులు జిల్లా అధికారులతో సహకరించి, తూర్పు గోదావరి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.జి.లక్ష్మీ శ అన్నారు.

శనివారం నాడు కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా నుండి కేరళ రాష్ట్రానికి బియ్యం తరలింపుపై జిల్లాలోని వివిధ రైస్ మిల్లర్ల ప్రతినిధులతో జె.సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జి లక్ష్మీ శ మాట్లాడుతూ కేరళ రాష్ట్రానికి ఎగుమతి చేసే బియ్యం విషయంలో రైస్ మిల్లర్లకు ఎదురయ్యే సమస్యలను కేరళ రాష్ట్ర అధికారులతో సంప్రదించి తగు విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెండింగ్లో ఉన్న సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని జెసి తెలిపారు. జిల్లాలో గత ఖరీఫ్ సీజన్ చక్కగా జరిగిందని, అదేవిధంగా త్వరలో ప్రారంభంకానున్న రబీ సీజన్కు రైస్ మిల్లర్ల ప్రతినిధులు పూర్తి సహకారం అందించి జిల్లాలను ప్రథమ స్థానంలో నిలపాలని రైస్ మిల్ ప్రతినిధులకు జేసీ తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర మరియు తూర్పు గోదావరి జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ ద్వారంపూడి భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి, ఇతర రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )